వరంగల్ తూర్పు
నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

11

ntnews.com
నమస్తే తెలంగాణ
శుక్రవారం 10 నవంబర్ 2023




సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

## కేసీఆర్ మ్యానిఫెస్టోను జనాల్లోకి తీసుకెళ్లాలి

- **కలిసికట్టుగా హ్యాట్రిక్ సాధిద్దాం**
- **శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

గిర్మాజీపేట, నవంబర్ 9: సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోను జనాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అందుకు ప్రతి కార్యకర్త కొత్త, పాత తేడా లేకుండా సమన్వయంతో పని చేసి హ్యాట్రిక్ సాధిద్దామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, బీఆర్ఎస్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి బండా ప్రకాశ్, ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం రాత్రి రాజశ్రీ గార్డెన్‌లో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, లీడర్లు, కార్యకర్తల మధ్య సమన్వయంపై కులంకశంగా చర్చించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఎక్కడా కానరావని, వాటిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికల వేళ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికి ఆసరాగా ఉంటున్న పథకాలు, ప్రతి లబ్ధిదారుడిని సంప్రదించి ఓటు అడగాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలుగా మనం ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించి ఓటు అభ్యర్థించాలన్నారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి పాలన సాగించారని, ఇప్పుడు మనం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక బద్నాం చేయడానికి సోషల్ మీడియా వేదికగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ చర్యలను తిప్పికొట్టి వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తూర్పులో గులాబీ జెండా ఎగురవేయడంలో 100 ఓట్ల ఇన్‌చార్జీలు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ నేత బాషకర్ల హరికృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు టింగిల్‌కార్ విజయ్ పార్టీలో చేరగా ప్రకాశ్ ఆహ్వానించారు. అలాగే, మండిబజార్ షేక్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గ్యార్మీ వేడుకలకు ఎమ్మెల్యే హాజరు కాగా, వారంతా మద్దతు తెలిపి గజమాలతో సత్కరించారు.

## 'సంస్కృతిని మరిస్తే మూలాలను మరిచినట్లే'

గిర్మాజీపేట, నవంబర్ 9: మన సంస్కృతిని మరిస్తే మూలాలను మరిచినట్లేనని తిరుపతి సంస్కృతాంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం ఆయన స్టేషన్‌రోడ్‌లోని శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలలో నిర్వహించిన 'భారతీయ సంస్కృతికి మూలాధారం–సంస్కృతం' అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఆకారపు హరీశ్‌కుమార్, ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్, అధ్యాపకులు రంగాచార్యులు, లింగమూర్తి, జయకృష్ణ, శ్రీధర్, కుమారస్వామి, దేవరాజు, సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వృథా

- **ఇక అభివృద్ధిని మర్చిపోవాల్సిందే..**
- **ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న హస్తం నేతలు**
- **సీఎం కేసీఆర్ పాలనలో దూసుకెళ్తున్న సంక్షేమం**
- **బీఆర్ఎస్ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**
- **28వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం**



గిర్మాజీపేట: ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్

గిర్మాజీపేట, నవంబర్ 9: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వృథా అని, ఇక రాష్ట్రంలో అభివృద్ధిని మర్చిపోవాల్సిందేనని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం ఆయన 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పనతో కలిసి పాతబీట్‌బజార్ వర్తక, వాణిజ్య సముదాయాల వద్ద, పిన్నవారివీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ 11 పర్యాయాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా తెలంగాణను పట్టించుకోలేదని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని, దాన్నిచూసి ఓర్వలేక కల్లబొల్లి మాటలతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని ప్రజలు గమనించాలని నన్నపునేని కోరారు. బీజేపీ దేశంలో మతకల్లోలాలు సృష్టించి.. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ఆగం చేస్తున్నదని ఎద్దేవా చేశారు. తాను బీట్‌బజార్‌లో తిరుగుతుంటే ప్రతి ఒక్కరికీ నాతో ఉన్న అనుబంధాన్ని గుర్తుకొచ్చిందన్నారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని మద్దతు తెలుపడం ఆనందంగా ఉందన్నారు. తొడలు కొట్టి, మీసాలు తిప్పేవాళ్లను నమ్మితే ఆగమైపోతామని తెలిపారు. కాంగ్రెసోళ్లు ఆజాంజాహీ మిల్లు అమ్ముకొని, దానిపై ఆధారపడిన వాళ్లను రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంగెం మండలంలో మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తనను అధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యానియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ అలీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, రవి, బాగల్ కల్యాణ్, నాయకులు పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమానికి మరింత కృషి

కాశీబుగ్గ: తూర్పులోని కార్మికుల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. 19వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కార్మికులు మార్కెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడుతానన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 18 ఏళ్ల నుంచి 57 ఏళ్లలోపు మహిళా కార్మికులందరికీ కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి పథకాల ద్వారా నెలకు రూ. 3 వేల భృతి అందిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు రాజబోయిన యాకయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### చింతల్‌లో నీరాజనాలు..

వరంగల్‌చౌరస్తా: వరంగల్ 36వ డివిజన్ చింతల్‌లో నన్నపునేని నిర్వహించిన ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై ఏమాత్రం అవగాహన లేని ప్యారాచూట్ నాయకులను రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. చింతల్‌లో ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. అనంతరం పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, మైనార్టీ నాయకులు మసూద్, డివిజన్ అధ్యక్షులు వేల్పుగొండ యాకయ్య, మర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బ్యాంక్ కాలనీలో బీఆర్ఎస్‌లో చేరికలు

పోచమ్మమైదాన్: వరంగల్ 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌పీఆర్ నగర్‌కు చెందిన సీపీఎం సీనియర్ నేత అక్కినపల్లి యాదగిరి, 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక శ్రీధర్ ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, సోల రవి, రాజ్ పటేల్, భద్రయ్య, కాలనీ అధ్యక్షుడు తరిగొప్పుల శంకర్,గౌరవ అధ్యక్షుడు కొలిపాక శ్రీను, ఎరుకల రవి పాల్గొన్నారు.

### *అన్నా.. గెలుపు మనదే..*

కరీమాబాద్: అన్నా.. గెలుపు మనదే అంటూ బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ వీరతిలకం దిద్దారు. గురువారం రంగశాయిపేటలోని ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేడల జనార్దన్ నివాసానికి నరేందర్ వెళ్లారు. దీంతో పద్మ ఆయనకు వీరతిలకం దిద్దారు.

## బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

- **వరంగల్ 'తూర్పు'లో ప్రచారంలో దూసుకెళ్తున్న పార్టీ శ్రేణులు**
- **అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన**
- **నన్నపునేనిని గెలిపించాలని విజ్ఞప్తి**

కరీమాబాద్/ఖిలావరంగల్, నవంబర్ 9: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతూ గురువారం 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోశాల పద్మ మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈదుల రమేశ్, నాయకులు పోశాల స్వామి, కలకోట్ల రమేశ్, కలకోట గిరి పాల్గొన్నారు. అలాగే, 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నన్నపునేనిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లం రవి, నాగపురి కల్పన, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోగాకు సందీప్, నాయకులు ఎంఏ జబ్బార్, తరాల రాజమణి, నాగమణి, కళావతి పాల్గొన్నారు. అంతేకాకుండా 37వ డివిజన్‌లో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో నన్నపునేని గెలుపు కోసం నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంగరబోయిన విజయ్, బిల్ల రవి, ప్రభాకర్, షవ్కత్ అలీ, మహిమూద్ అలీ, రబ్బాని, భిక్షపతి పాల్గొన్నారు.

### మరోసారి అవకాశం కల్పించాలి

గిర్మాజీపేట: తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతూ 25, 26, 28, 33వ డివిజన్లలో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు బాలిన సురేశ్, గందె కల్పనా నవీన్, ముష్కమల్ల అరుణా సుధాకర్, బీఆర్ఎస్ నేత బస్వరాజు శ్రీమాన్ ఆధ్వర్యంలో నాయకులు ఆయా డివిజన్లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కొలిపాక శ్రీనాథ్, బాగల్ కల్యాణ్, జన్ను శ్యామ్, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానం చేసిన మహిళలు

### బీఆర్ఎస్‌తో పేద ప్రజలకు న్యాయం

కాశీబుగ్గ: బీఆర్ఎస్ సర్కారుతోనే పేద, మధ్య తరగతి ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ అన్నారు. నన్నపునేని నరేందర్ గెలుపు కోరుతూ 19వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, వేముల నాగరాజు, చిలువేరు పవన్, బీ కిరణ్, రామ శివ, పులిచేరి రమేశ్, పాలకుర్తి హరిప్రసాద్, చెన్నూరి కిశోర్, బెజ్జుల సతీశ్, నవీన్, నూకల రాణి, గొల్ల తిరుపతమ్మ పాల్గొన్నారు.

### దేశాయిపేటలో ముమ్మర ప్రచారం

పోచమ్మమైదాన్: నన్నపునేనిని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని 13వ డివిజన్ దేశాయిపేటలో ప్రచారం చేశారు. కార్పొరేటర్ సురేష్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు ఎండీ యాకూబ్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, 23వ డివిజన్‌లో పార్టీ ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నన్నపునేని విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.

## మౌలాలి పాఠశాలను సందర్శించిన కలెక్టర్

పోచమ్మమైదాన్, నవంబర్ 9: వరంగల్ 13వ డివిజన్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ మౌలాలి పాఠశాలను కలెక్టర్ పీ ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో బోధనా తీరును తెలుసుకున్నారు. అనంతరం ఐదో తరగతి గదికి వెళ్లి యూనిఫాం ఎందుకు వేసుకుని రావడం లేదని విద్యార్థులను అడిగారు. యూనిఫాం చిన్నగా ఉన్నందున పిల్లలు వేసుకోవడం లేదని, పెద్ద సైజు కావాలని నిర్వాహకులకు చెప్పినట్లు హెచ్‌ఎం జానకి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పిల్లలు యూనిఫాం వేసుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## రేపు ఉర్సు గుట్ట వద్ద నరకాసురవధ

కరీమాబాద్, నవంబర్ 9: ఉర్సు రంగలీలా మైదానంలో శనివారం సాయంత్రం నరకాసురవధ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నరకాసురవధ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి తెలిపారు. ఉర్సు రంగలీలా మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 అడుగుల భారీ నరకాసుర ప్రతిమ, రంగరంగుల తారాజువ్వలు ప్రజలకు కనువిందు చేయనున్నాయన్నారు. సుమారు రూ. 5 లక్షల విలువైన పటాకులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. సమావేశంలో కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శులు వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు మాటేటి శ్యామ్, వంగరి సురేశ్, కార్యవర్గ సభ్యులు అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, మరుపల్ల శివ, పోలెపాక మల్లేశం, తౌటం నర్సింహ, కొమ్ము రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మరుపల్ల రవి